## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ఎదులాపురం : పాఠశాలలను బంద్ చేయిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఎదులాపురం, జూన్ 26 : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆదిలాబాద్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ఏబీవీపీ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, నిఖిల్, శివసాయి పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, జూన్ 26 : విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ చంద్రగిరి శివ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు రాలేదని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు దినేశ్, దీపక్, జీవన్, మనోజ్, నరేందర్, నితీశ్, ఆకాశ్, చరణ్ పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

లక్ష్మణచాంద, జూన్ 26: జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం.. రాచాపూర్ గ్రామానికి చెందిన కుమారి రాజేందర్ (27)కు కొద్ది రోజులుగా మానసిక స్థితి బాగలేక బాధపడుతున్నాడు. తరుచుగా తాను చనిపోతానని కుటుంబ సభ్యులకు తెలిపేవాడు. గతంలో ఒకసారి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి తన పంట చేనులోని నెమలి చెట్టుకు తాడుతో ఉరివేసుకున్నాడు. అతని భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత తెలిపారు. మృతునికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఇచ్చిన మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



తాంసి : మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి, జూన్ 26 : ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి తప్పారని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన రూ.లక్షా 116 పేదింటి ఆడబిడ్డకు అందాయని, మరి రేవంత్ రెడ్డి చెప్పిన తులం బంగారం ఎక్కడికి వెళ్లిందో చెప్పాలన్నారు. పేదలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని విమర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, సుధాకర్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, నాయకులు మహేందర్, ముచ్చ రఘు, వెంకటరమణ, అరుణ్‌కుమార్, రజినీకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

### తులం బంగారం జాడ ఎక్కడ..

తాంసి(భీంపూర్), జూన్ 26 : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కల్యాణ లక్ష్మితో తులం బంగారం ఇస్తానన్న జాడ లేదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. భీంపూర్ మండలంలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ధన్నూర్ గ్రామానికి చెందిన బేబీ ఆఫ్ తరణ్యకు రూ.లక్షా 50 వేల ఎల్‌వోసీని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగయ్య, జడ్పీటీసీ సుధాకర్, నాయకులు సంజీవ్ రెడ్డి, అక్షయ్‌కుమార్, మాజీ సర్పంచ్ లింబాజీ, అనిల్, మహేందర్, జహూర్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

తలమడుగు, జూన్ 26 : మందబోగూడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మెస్రం కిషన్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

తలమడుగు, జూన్ 26 : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. చర్లపల్లి గ్రామంలో చేపడుతున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

### అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

ఎదులాపురం, జూన్ 26: ఆదిలాబాద్ రూరల్ మండలం బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. జిల్లాలో రైతులు సాగు చేస్తున్న వివిధ పంటల విత్తనాలు మొలకెత్తాయని వర్షాలు కురువాలని దేవుడిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఇచ్చోడ ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, దేవేందర్ రెడ్డి, తిరుమల్ గౌడ్, రవీందర్ రెడ్డి, పాండురంగ్, శేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలు

భైంసా, జూన్ 26: భైంసాలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సికిల్ సెల్ (రక్తహీనత) పరీక్షలు నిర్వహించారు. స్థానిక బస్తీ దవాఖాన వైద్యులు కమలేశ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో 100 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. సేకరించిన శాంపిళ్లను వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పంపుతామన్నారు. ఏఎన్‌ఎం కల్పన, ఆశకార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారం

మాదక ద్రవ్యాలకు బానిస అయితే యువత భవిష్యత్ అంధకారం అవుతుందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బుధవార అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ర్యాలీ తీశారు. అదే విధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ని పాఠశాలలు, కళాశాలల్లో పోలీసులు విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

- నమస్తే నెట్‌వర్క్




ఎదులాపురం : ర్యాలీలో పాల్గొన్న ఏఎస్పీ సురేందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారులు



బోథ్: ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ రమేశ్, ఎంపీడీవో రమేశ్




నిర్మల్ అర్బన్: ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు




భైంసా: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



ఖానాపూర్ టౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, పోలీసులు

### మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లాస్థాయి పోటీలు

సోన్, జూన్ 26 : నిర్మల్‌లోని సోఫినగర్ గురుకుల పాఠశాల, కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ రవీందర్‌రెడ్డి, జిల్లా లీగల్ అథారిటీ చీఫ్ కే రాజలింగం, కౌన్సిల్ సభ్యులు లింగగౌడ్, నిర్మల్ పట్టణ ఎస్ఐ సుమాంజలి పాల్గొని మాదక ద్రవ్యాల దుర్వినియోగం అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రోహిణి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు సలోమికరుణ, నర్సయ్య, జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్, న్యాయ నిర్ణేతలు మోహన్‌రావు, నారాయణవర్మ, వనజ, రమణరావు, స్నేహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాఠశాలలో నాణేల ప్రదర్శన

బోథ్, జూన్ 26 : మండలంలోని గుర్రాల తాండ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 40 దేశాల కరెన్సీ, నాణేలు ప్రదర్శించారు. ఆయా సందర్భాల్లో విడుదల చేసిన మహనీయుల, జయంతి, వర్ధంతిలా నాణేలు, నిజాం నాటి నాణేలు, బ్రిటిష్ వారి నాణేలు, మొగల్ పాలకుల అక్బర్ నాటి రాగి నాణేలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుల గంగాధర్, ఉపాధ్యాయురాలు సవిత, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ బాశెట్టి పాల్గొన్నారు.

### బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



బ్యాంకు మేనేజర్‌ను సన్మానిస్తున్న నాయకులు

బోథ్, జూన్ 26 : బోథ్‌లోని యూనియన్ బ్యాంక్(ఆంధ్రబ్యాంక్) మేనేజర్‌గా రాకేశ్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ సర్పంచ్ గోర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాజు శాలువాతో సన్మానించారు.

### చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఇంద్రవెల్లి, జూన్ 26: గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు చెడు అలవాట్లకు దూరం ఉండాలని ఉట్నూర్ సీఐ మొగిలి అన్నారు. బుధవారం గిన్నేరా గ్రామ పంచాయతీ పరిధిలోని తోయగూడలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేస్తూనే తమ పిల్లలను పాఠశాలకు పంపించి ఉన్నత చదువులు చదివించాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి సాగు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 26: మున్సిపల్ శాఖలో జూనియర్ సహాయకులు, వార్డు అధికారులుగా సర్దుబాటైన 1266 మంది పూర్వ వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోనే చేర్చుకోవాలని ఉద్యోగులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనుభవం, అవగాహన ఉన్న పూర్వ వీఆర్ఏలనే రెవెన్యూ డిపార్ట్‌మెంట్లకు తీసుకోవాలని కోరారు.

### గొడిసేర్యాలలో గ్రామ సభ

దస్తురాబాద్, జూన్ 26 : మండలంలోని గొడిసేర్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. హరితహారం, వానకాలంలో ప్రబలే వ్యాధులపై తీసుకోవాల్సిన చర్యలు, ఇంటి పన్ను వసూళ్లపై చర్చించి తీర్మానం చేసినట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త, వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్లాంటేషన్ పనుల పరిశీలన

తలమడుగు, జూన్ 26 : భరంపూర్ గ్రామంలో హరితహారంలో భాగంగా చేపడుతున్న కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులను ఎంపీడీవో శేఖర్ పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో మేఘమాల ఉన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

భైంసాటౌన్, జూన్ 26 : భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కదం గంగాధర్ ఇటీవల మృతి చెందాడు. అదేవిధంగా సంతోష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రామేశ్వర్, నాయకులు శ్రీనివాస్, నవీన్, రమేశ్ ఉన్నారు.

### ఛత్రపతి సాహు మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

భైంసా, జూన్, 26 : రిజర్వేషన్ల పితామహుడు, గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అయిన రాజర్షి ఛత్రపతి సాహు మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధాచార్యులు ప్రసంజిత్ హేమ్లే అన్నారు. భైంసాలోని ఏపీ నగర్‌లో బీఎస్ఐ ఆధ్వర్యంలో బుధవారం సాహు మహారాజ్ 150వ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రకాశ్, గణేశ్, శంకర్, ఆకాశ్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ), జూన్ 26: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీసీ నాయకులు, గ్రామస్తులు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 148వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి, నరేందర్, రాజు, చందు, సూర్య పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **MD. Sajid S/o Abdul Samad, Occ: Business, R/o H.no. 4-1-51, Panjesha Chowk, Bhainsa, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot No. 13 & 14 in Sy.No.429/^C, total admeasuring (20'x30')x2 = 1200 Sq feet 133.33 Sq yards = 111.47 Sq. meters situated at Bhainsa town, within the Municipality Bhainsa, Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: 25' wide road, West: plot no. 15, North: 40' wide road and South: plot no. 66. At present **MD. Sajid S/o Abdul Samad** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a Five days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO**, Advocate
H.no:1-3-458, Shastrinagar, South Nirmal
Nirmal 504106, Cell: 9959298938

# ప్రజలు సహకరించాలి : ఎస్పీ, ఏఎస్పీ




నో డ్రగ్స్ ఆకారంలో విద్యార్థులు

బాసర, జూన్ 26 : మాదక ద్రవ్యాల నివారణకు ప్రజలు సహకరించాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్ పేర్కొన్నారు. బుధవారం బాసర ట్రిపుల్ ఐటీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సృజన, అసోసియేట్ డీన్ దత్తు, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ రాకేశ్‌రెడ్డి, ముథోల్ సీఐ మల్లేశ్, బాసర ఎస్ఐ గణేశ్, క్యాంపస్ సెక్యూరిటీ ఆఫీసర్ సీఐ రాకేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

**I, ANTAKALA SRINIVAS,** S/o Late Antakala Gangareddy (Old Name) Age: 45 years, Occ: Agriculture, R/o H.No. 13-321, Medariwada, Mancherial, Mandal: Mancherial, Dist: Mancherial,. I have changed my name as **ANTAKALA SRINIVAS REDDY S/o Late Antakala Gangareddy,** (New Name).

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# మండల సర్వసభ్య సమావేశం బహిష్కరణ



సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న సభ్యులు

కుంటాల, జూన్ 26 : కుంటాలలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరుగనున్న మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అప్కా గజ్జారాం, ఎంపీటీసీలు బహిష్కరించారు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో వైద్యురాలు శృతి పనితీరును తప్పుపట్టిన ఎంపీపీపై వైద్యురాలు తప్పుడు కేసు పెట్టారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

### కేసును ఎత్తివేయాలి

ఇటీవల కుంటాలలోని రైతు వేదికలో జరిగిన ఓ అధికారిక సమావేశంలో వైద్యాధికారిణి శృతి విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని ఎంపీపీ గజ్జారాం అన్నారని, ఒక అధికారిక సమావేశంలో మాలాంటి ప్రజాప్రతినిధులను అగౌరవపరిచే విధంగా సదరు అధికారిణి ప్రవర్తించారని వైస్ ఎంపీపీ పసుల మౌనిక ఆరోపించారు. జనరల్ బాడీ మీటింగ్ బహిష్కరణ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడారు. గత మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు కూడా ఆమె పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన దాఖలాలు ఉన్నాయని, గతంలో తనపై ఎంపీపీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు కావున ఎంపీపీని రాజకీయంగా దెబ్బతీయాలని కక్ష్య గట్టి కొందరి ప్రోబ్బలంతో సదరు అధికారిణిచే రాత్రికి రాత్రే పోలీసులకు ఫిర్యాదు చేయించి కేసు నమోదు చేశారని ఆమె అన్నారు. కోఆప్షన్ సభ్యుడు గౌస్ మాట్లాడుతూ ఆ సమావేశానికి తాను కూడా హాజరయ్యానని, గజ్జారాం ఒక మండల పరిషత్ అధ్యక్షుడిగా అందరూ అధికారులను ఉద్దేశించి మాట్లాడినట్టే ఆ వైద్యాధికారి పనితీరుపై మాట్లాడారని ఎలాంటి వ్యక్తిగత దూషణలు చేయలేదని అన్నారు. ఎంపీపీపై రిజిస్టర్ అయిన అక్రమ కేసును ఎత్తివేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌనిక, ఎంపీటీసీలు సుధాకర్, సునంద, రవి, మధు, కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాల్గొన్నారు.

## మిగులు స్కూల్ అసిస్టెంట్ ఖాళీలకు పదోన్నతులు చేపట్టాలి

భైంసా, జూన్, 26 : ఒకే ఉపాధ్యాయుడికి ఒకటి కంటే ఎక్కువ పదోన్నతి ఉత్తర్వులు జారీ కావడంతో అనివార్యంగా మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ ఖాళీలకు పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం భైంసాలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నెలనెలా పదోన్నతులు, ఏడాదిగా ఒకసారి బదిలీలు చేపట్టేలా సంఘ పక్షాన కృషి చేస్తామన్నారు. అంతేగాకుండా సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల విద్యాశాఖలో అన్ని రకాల పర్యవేక్షణ అధికారి పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన విద్యావలంటీర్లను, పారిశుధ్య సిబ్బందిని నియమించాలన్నారు. కుభీర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. సమావేశంలో జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్, నాయకులు నాగభూషణ్, బాజిరెడ్డి, వెంకటేశ్వర్ రావు, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్

## తాగునీటి సమస్య పరిష్కారం

ఖానాపూర్, జూన్ 26 : ఖానాపూర్‌లోని సుభాష్‌నగర్ గొండుగూడ కాలనీలో మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి రాకపోవడంతో కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంకు ఫిర్యాదు చేశారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్‌తో కలిసి చైర్మన్ కాలనీలో పర్యటించారు. మున్సిపల్ సిబ్బందిచే నూతన పైపులైన్ వేయించి సమస్య పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట ఏఈ తిరుపతి, వార్డు ప్రత్యేకాధికారి సంతోష్, నాయకులు ఉన్నారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బజార్‌హత్నూర్, జూన్ 26 : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఉదయం 11 గంటలకు తహసీల్దార్ శంకర్ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

దస్తురాబాద్, జూన్ 26 : గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీవో అనిల్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని గొడిసేర్యాల గొండుగూడెం(జీ) గ్రామ పంచాయతీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. నర్సరీ, పలు రికార్డులను పరిశీలించారు. హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని, మొక్కలు నాటేందుకు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , తదితరులు ఉన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి వైకుంఠధామం

నిర్మల్ అర్బన్, జూన్ 26 : నిర్మల్‌లోని శివాజీ చౌక్‌లో గల వైకుంఠధామం పనులను సత్వరమే పూర్తి చేసి పట్టణ ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. బుధవారం వైకుంఠధామం పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట అధికారులు సంతోష్, హరిభువన్, నాయకులు పోశెట్టి, శంకర్ ఉన్నారు.

## ఆలయాల నిర్మాణానికి జీవో విడుదల

భైంసా, జూన్ 26 : ముథోల్ నియోజకవర్గంలోని ఎనిమిది ఆలయాల నిర్మాణాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జీవో విడుదల చేసినట్లు ఎమ్మెల్యే రామారావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మార్కండేయ ఆలయం, మన్మద్ గ్రామంలోని రామలాయం, పుస్పూర్ గ్రామంలోని భీమన్న ఆలయం, సింగన్‌గావ్ గ్రామంలోని మహాలక్ష్మి ఆలయం, లోకేశ్వరంలో మల్లన్న ఆలయం, కామోల్‌లో పెద్దమ్మ ఆలయం, బాసరలో బీరప్ప ఆలయం, తానూర్‌లో ద్రుపతిమాత ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు.

## పరామర్శ

భైంసా, జూన్ 26 : పట్టణంలోని కిసాన్ గల్లికి చెందిన కానోల్ల గంగాధర్ కుమారుడు ప్రకాశ్ ఇటీవల అనారోగ్యానికి గురై దవాఖానలో చేరడంతో బుధవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు పండిత్ రావు, తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 26 : మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మండలంలోని కొండపూర్ నుంచి పురాతన శివాలయం వరకు మొరం రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని 32 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆర్మీ జవాన్ రాజేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీపీ అమృత్‌రావ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇమామ్, శివాలయ కమిటీ సభ్యులు విఠల్ పటేల్, అశోక్, మాజీ సర్పంచ్‌లు రఘురాం, అనిల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ



పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ పవన్‌నాయక్

ఎదులాపురం,జూన్ 26: ఆదిలాబాద్‌లోని వార్డు నెంబర్12 పరిధిలోని ఆదిత్యనగర్‌లో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి బుధవారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, స్థానిక కౌన్సిలర్ పవన్ నాయక్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గతంలో పాఠశాల అద్దె కొనసాగుతున్న నేపథ్యంలో రూ.20 లక్షలతో పనులు ప్రారంభించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ అరుణ్‌కుమార్, కాలనీవాసులు నూతన్, వంశీ, జహీర్‌షేక్, కలీం రాధాబాయి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో అండగా...



భార్య గీతకు నగదు అందజేస్తున్న స్నేహితులు

సోన్, జూన్ 26: నిర్మల్ మండలం రత్నాపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన ఎనిగందుల శ్రీనివాస్ గీత దంపతులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మణచాంద మండలం వడ్యాల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2000–01 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కలిసి నగదును సేకరించారు. బుధవారం వారి ఇంటికెళ్లి రూ.32,300 మిత్రుడు శ్రీనివాస్ భార్య గీతకు అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఉట్నూర్, జూన్ 26: మండల కేంద్రానికి చెందిన కొంద్ర శంకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న 1999–2000 బ్యాచ్ పదో తరగతిలో చదువుకున్న తోటి స్నేహితులు శంకర్ కుటుంబీకుల వివరాలు సేకరించారు. అనంతరం పేద కుటుంబానికి తలో కొంత సాయం అందించి రూ.14వేలు శంకర్ సతీమణి హరితకు అందజేశారు. ఇక్కడ చిన్ననాటి మిత్రులు కాంపెల్లి ప్రకాశ్, శ్రీధర్, కృష్ణ, కుటుంబీకులు భీమన్న, హరిత, సాయికిరణ్ ఉన్నారు.